కర్నూలు । నంద్యాల
వార్త
13 నవంబర్ 2025 గురువారం పేజీలు 4

# కొట్టాలచెరువు భూ రీసర్వే గ్రామ సభ..!

: చెంచుల నూతన గృహాల ప్రారంభోత్సవం
: ఎవరి భూములు వారే సాగు చేసుకోవాలి
: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు, నవంబర్12, ప్రభాతవార్త:** కొట్టాలచెరువు పనరావాస గ్రామ చెంచులు ప్రభుత్వం ఎవరికి కేటాయించిన భూములను వారే సాగు చేసుకోవాలని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. భూ రీసర్వే గ్రామ సభలో ఎంఎల్ఏ బుడ్డా మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో చెంచులకు ఒక్క ఇల్లు కూడా నిర్మించిన పాపన్న పోలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన పంట పొలాలను విక్రయించినా కొనుగోలు చేసినా నేరం అన్నారు. కొట్టాలచెరువు గ్రామంలోని 165 చెంచు కుటుంబాలు సుమారు 394 ఎకరాలో పంటలు సాగు చేసుకుంటున్నారు. చెంచు రైతులు తమ భూములను స్వయంగా రెవెన్యూ అధికారులచే ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ రీసర్వే చేయించుకోవాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ముందస్తు షెడ్యూల్ ప్రకారం సాగు భూముల రీసర్వే చేయించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఎంఏవై కింద 55 చెంచు కుటుంబాలకు నిర్మించినసూతన నివాస గృహాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధిక, హౌసింగ్ ఈఈ శ్రీహరి, గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సిపి శ్రేణులతో.. దద్దరిల్లిన డోన్..!

: ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ
: బాబు వంచనపై కదం తొక్కిన యువత
: చంద్రబాబు లోగుట్టు ప్రజలకు అర్థమైంది



**డోన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** డోన్ పట్టణం లోని ప్రధాన వీధులు బుధవారం వైయస్ఆర్‌సీపీ శ్రేణుల నినాదాలతో మారుమ్రోగింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు, యువత, మహిళలు, పార్టీ నాయకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. దుర్గమ్మగుడి వద్ద ప్రారంభమైన ర్యాలీ, ఎంపీడీఓ కార్యాలయం వరకు అఖండ ఉత్సాహంతో సాగింది. "పీపీపీ విధానం రద్దు చేయాలి", "ప్రజా ఆస్తులను బినామీలకు అప్పగించొద్దు" అంటూ డోన్ వీధులంతా నినాదాలతో మారుమ్రోగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఒకే ప్రభుత్వమే 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేసింది. వైయస్ జగన్ మోహన్ రెడ్డి..

• వివరాలు 2లో



# ఉన్నత విద్యతో..ఉన్నత శిఖరాలు..!

- సమాజ ఋణం తీర్చుకోవడం ప్రతి విద్యార్థి బాధ్య..
- రాయలసీమ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- 75 గోల్డ్ మెడల్స్ 283 పీహెచ్డీలు ప్రధానం






**కర్నూలు, నవంబర్ 12, ప్రభాతవార్త :** విద్య ద్వారా ప్రగతి సాధించిన ప్రతి ఒక్కరూ తమ విద్యాసంస్థకు, సమాజానికి ఋణం తీర్చుకోవడం ప్రాథమిక కర్తవ్యం, బాధ్యతగా భావించాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి డిగ్రీలు స్వీకరిస్తున్న విద్యార్థులందరూ తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు రాయలసీమ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్. రాయలసీమ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. వర్సిటీకి చేరుకున్న వెంటనే ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్, అనంతరం స్నాతకోత్సవ వేడుకలను ప్రారంభించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. వెంకట బసవరావు ప్రగతి నివేదికను సమర్పించారు. వర్సిటీలో జరుగుతున్న పరిశోధనలు, ఆధునిక సౌకర్యాలను వివరించారు. విశ్వవిద్యాలయం ఏర్పడిన తర్వాత తొలిసారిగా గవర్నర్ ప్రత్యక్షంగా రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. తరువాత గవర్నర్ వివిధ కోర్సుల్లో అగ్రగాములైన విద్యార్థులకు బంగారు పతకాలు, డిగ్రీలను ప్రదానం చేశారు. నాణ్యమైన బోధన, పరిశోధనలద్వారా రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తోందని ప్రశంసించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా విద్యార్థుల కృషి కీలకమని, నూతన విద్యావిధానం ఇందుకు తోడ్పడుతుందని గవర్నర్ అన్నారు. ఉన్నత విద్య ద్వారా సమాజానికి సేవ చేయడం ద్వారా జీవిత సార్థకత పొందవచ్చని హితబోధ చేశారు. బంగారు పథకాలు వచ్చిన వారిలో 80 శాతం బాలికలు వున్నారు.. ఇది బాలురకు హెచ్చరిక కూడా.. బాలురు కూడా కష్టపడి బంగారు పథకాలు తెచ్చుకోవాలని సూచించారు.. విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.. విద్య వ్యక్తిగత అభివృద్ధికి పునాది వేస్తుందన్నారు.. ఉన్నత విద్య ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగిస్తుంది.. డిగ్రీలు యువతకు విలువైన పెట్టుబడిగా అభివర్ణించారు. గవర్నర్, ఎ.ఎం. గ్రీన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రామ్‌కుమార్‌కు గౌరవ డాక్టరేట్..



• వివరాలు 2లో




## రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి.. ఆత్మీయ స్వాగతం





**కర్నూలు, నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు..జిల్లా పర్యటనలో భాగంగా విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11 గంటలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లు కర్నూలు ఎయిర్ పోర్టులో తదితరులు ఘనంగా స్వాగతం పలికారు..ఈ సందర్భంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి రాయలసీమ యూనివర్సిటీ కి బయలుదేరారు..కర్నూలు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## పదో తరగతి పరీక్షలరుసుం.. వివరాలు దాపరికం..!?

- నేటి నుండి ఫీజులు కట్టించుకోవాలంటూ ప్రభుత్వ ఉత్తర్వులు..
- కొన్ని పాఠశాలల్లో ముందస్తుగానే ఫీజు చెల్లింపులు..
- పరీక్షల ఫీజులను గోప్యంగా ఉంచడానికి కారణం?

**ఉన్నత పాఠశాలలో పదో తరగతి అతి కీలకం..ఈ పదో తరగతిలోనే పబ్లిక్ పరీక్షలే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయి.. ఈలాంటిపరీక్షలకు సంబంధించి వారు రాసే పబ్లిక్ పరీక్షలకు చెల్లించాల్సిన పరీక్షల ఫీజుల విషయంలో విద్యాధికారులు దాపరికం పాటిస్తున్నారు.ఈ నెల 13వ తేది నుండి అంటే గురువారం నుండి పరీక్ష ఫీజులు కట్టించుకోవలసి ఉండగా ఇంత వరకు విద్యాశాఖ అధికారులుఎందుకు పేపర్ ప్రకటనలు కూడా ఇవ్వలేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.. ఈ పరీక్షల ఫీజుల గురించి గోప్యంగా ఉంచడంవెనకు కారణాలు ఏమిటోప్పాలంటూ కోరుతున్నారు.. పరీక్షల ఫీజుల వివరాలు బయటికి వస్తే ప్రశ్నించేవారు దురుపడతారన్నఉద్దేశ్యంతోనే ఈ విషయాన్ని పబ్లిసిటీ చేయటం లేదా అన్నా అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.. ఇదిలా ఉండగా కొన్నిపాఠశాలల్లో నైతే వలసలకు వెళ్లే పిల్లలతో ముందస్తుగానే పరీక్షల ఫీజులను వసూళ్లు చేసినట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి..కాగా మరి కొన్ని పాఠశాలల్లో ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఆ విధానాన్నికి తెర లేపుతున్నట్లు కనిపిస్తోంది..**




**కోసిగి, నవంబరు 12, ప్రభాతవార్త**

**ఫీజుల వివరాలను పరిశీలిస్తే:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజులు కట్టించుకునేందుకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది..నవంబరు 13వతేది నుంచి నవంబరు 25వ తేది వరకు పదో తరగతి పరీక్ష ఫీజులు కట్టించుకోవాలంటూ ఆ ఉత్తర్వులలో ప్రభుత్వం పేర్కొంది..ఇందులో భాగంగానే రెగ్యూలర్ విద్యార్థులకు సంబందించి మొత్తం అన్ని సబ్జెక్టులకు కలిపి కేవలం రూ.125లు మాత్రమే చెల్లించాలంటూ ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.. మూడు కన్నా తక్కువ సబ్జెక్టులు అయితే రూ.110లు, అంతకన్నా మరి ఎక్కువైతేరూ.135లు ఫీజు చెల్లించాలి.. ఒకేషనల్ విద్యార్థులకు అయితే రూ.60లు వంతున ఫీజు చెల్లిస్తే సరిపోతుందంటూ ప్రభుత్వంస్పష్టంగా చెబుతుంది.. ఈ నెల 25వ తేది దాటితే 26వ తేది నుండి డిసెంబరు 3వ తేది..

2లో

# ప్రవేటీకరణ వ్యతిరేకిస్తు కధం తొక్కిన.. వైసిపి శ్రేణులు..!

: పేద విద్యార్థులకు వైద్యవిద్యపై కుట్ర




**నంద్యాల, నవంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** పేద విద్యార్థులు వైద్యవిద్య దూరము చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని నంద్యాల మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశురెడ్డి, మ్మెల్సీ ఇస్సాకు బాషలు అరోపించారు. వైద్యకళాశాలను ప్రవేటీకరణను వ్యతిరేకిస్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలును మేరకు నంద్యాల శిల్పారవి నేతృత్వములో ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు ఈర్యాలీలో వైసిపి బీరా సంఖ్యలో పాల్గొని కధం తొక్కిరు ఇసుకు నేలపై వేస్తు కింద పడనీ రీతిలో జనం ప్రజా ఉద్యములో పాల్గొని కధం తొక్కారు. స్థానిక నూనెపల్లి సెంటరు నుండి ర్యాలీ ప్రారింబించి కలెక్టరు ర్యాలయం వరకు సాగింది. అక్కడ కార్యకర్త నినాదాల మద్య కలెక్టరేట్ దద్దరిలింది, అనంతరము మాజీ, యంయల్ఎ,ఎమ్మెల్సీ లు ఇతర నాయకులు వినతి పత్రము అందించారు. ఈసందర్భముగా శిల్పారవి, ఇస్సాకు బాషాలు మాట్లాడుతూ మెడికల్ కాలేజి ప్రవేటీకరణ చేయాలన్న అలోచన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండు చేశారు. వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్ర చరిత్రలో మునెనుపెన్నడు చేయని విదముగా ఏకంగా 17 మెడికల్ కాలేజిలను రాష్ట్రానికి తీసుకువచ్చారని చెప్పారు. ఇది ప్రజల ప్రభుత్వమా లేక ప్రవేటు ప్రభుత్వంమా అని సూటిగా ప్రశ్నించారు. 2లక్షల కోట్లతో అమరివతి నిర్మిస్తాని ప్రగల్పిలు పలుకుతున్న ఈ కూటమి ప్రభుత్వానికి 5 కోట్లతో మెడికల్ కాలేజిలు నిర్మించాలేరా అంటు ప్రశ్నించారు.ప్రేటు వ్యక్తులకు వార వ్యాపార ప్రయోజనాలకు పిపిపి విదానం తీసకు వచ్చారని విమర్శించారు.

## ఆర్ఎస్ రంగాపురంలో.. వ్యక్తి.. దారుణ హత్య..!



**బేతంచెర్ల, నవంబరు 12, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆర్ఎస్‌రంగాపురంకు చెందిన సయ్యద్ మహబూబ్ బాషా (39) అనే వ్యక్తిని మధుభూపాల్ అనే వ్యక్తి కత్తులతో పొడిచి దారుణ హత్యచేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు సిఐ వెంకటేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. వివరాల మేరకు మృతుని భార్య మున్నితో నిందితుడు మధుభూపాల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని మృతుడు మంగళరాత్రి గొడవ పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నటు సిఐ తెలిపారు. దీనిని మనుసులో ఉంచుకొని రాత్రి 12.30 గంటల సమయంలో మధుభూపాల్ ఇంట్లోకి వచ్చి కత్తితో పొడిచి హత్యచేశాడని మృతుని కూతురు అసియా ఫిర్యాదులో పేరొ న్నట్లు సిఐ తెలిపారు. ఈఘటనపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



# ఇంటి దొంగే.. కాజేస్తున్నాడా..?

- సివిల్ సప్లయ్ గోడౌన్ లో అవినీతి తిమింగలం
- పేదల బియ్యం పక్కదారి
- డీలర్ల సహకారంతో.. యధేచ్ఛగా రవాణా
- విచారణ జరిపిస్తాం.. పౌరసరఫరాల శాఖ డిఎం





**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రతీ నెలా లబ్దిదారులకు రేషన్ బియ్యం అందిస్తున్నాయి. అయితే ఎమ్మిగనూరు సివిల్ సప్లయ్ గోడౌన్ లో ఓ ఇంటి దొంగ ఆ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ, లక్షల రూపాయలు సొమ్ము కాజేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతినెలా రేషన్ లబ్ధిదారులకు ఉచిత బియ్యం పంపిణీ కోసం సీఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కింద మిల్లర్లు ఇచ్చిన బియ్యాన్ని ఎఫ్సీఐ, పౌరసరఫరా శాఖ ప్రధాన గోదాముల్లో నిల్వ చేస్తారు. అక్కడి నుంచి మండల స్థాయి గోదాం (ఎంఎల్ఎస్) పాయింట్లు, అటు నుంచి రేషన్ షాపులకు బియ్యం సరఫరా అవుతుంది. ఈ రెండు దశల్లో బియ్యం రవాణాకు కాంట్రాక్టర్లు ఉంటారు. చాలా చోట్ల ప్రభుత్వానికి సొంత గోదాములు లేక అద్దెకు తీసుకుంటోంది. కొన్ని చోట్ల ప్రైవేటు, సహకార శాఖ, గిడ్డంగుల సంస్థ, వ్యవసాయ మార్కెట్, జీసీసీ గోదాములను ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలో వందల ఎంఎల్ఎస్ పాయింట్లు ఉండగా, రేషన్ షాపులకు లక్షల్లో మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేయాల్సి ఉంది. మొదట ఒక్కో లబ్ధిదారుడికి కిలోలు చొప్పున బియ్యం ఇవ్వగా, కరోనా తర్వాత లబ్ధిదారులకు అధిక కిలోల చొప్పున ఇవ్వడంతో ఆ కోటా పెరిగింది. ఈ నేపథ్యంలో స్టాక్ పెరగడం, ఉచిత బియ్యం కావడంతో క్షేత్రస్థాయిలో అక్రమాలు పెరిగాయి.**

*కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :*

**ఆన్లైన్, తనిఖీలు ఉన్నా..!**

ప్రతీ ఎంఎల్ఎస్ పాయింట్లలో నెల నెలా బియ్యం నిల్వలపై ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలి. జిల్లాల్లో స్థానిక అదనపు కలెక్టర్ (రెవెన్యూ), పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆర్డీవో, ఎమ్మార్వో లు ఈ పాయింట్లను తనిఖీలు చేయాలి. కానీ ఇది చాలా చోట్ల జరగడం లేదు. పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు మాత్రం తేడాలు బయటపడుతున్నాయి. చాలా చోట్ల ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్చార్జిలు నేరుగా కొంతమంది రేషన్ డీలర్లు, అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులతో సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి నుంచి బియ్యం పక్క దారి పట్టిస్తున్నారు. మిల్లులకు రీ సైక్లింగ్కు సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎంఎల్ ఎస్ పాయింట్ల ఇన్చార్జిలు ఉన్నతాధికారుల అండదండలతోనే హమాలీ, రవాణా చార్జిలు, గన్నీ సంచుల్లోనూ అవకతకవలకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. కొన్ని చోట్ల ఎంఎల్ఎస్ పాయింట్లలోనే బఫర్ స్టాక్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రైస్ మిల్లు నుంచి బియ్యం రాకున్నా వచ్చినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. ఇందులో ఉన్నతాధికారుల నుంచి సైతం పరోక్షంగా సహాయ, సహకారాలు అందుతున్నట్లు అనుమానాలు ఉన్నాయి. మరోవైపు నెలా వారీ కోటా బియ్యంలో క్వింటా, అరక్వింటా తక్కువగా వస్తున్నాయని డీలర్లు వాపోతున్నారు. అయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు మాత్రం సాహసం చేయడం లేదని సమాచారం. ఇలా అక్రమంగా దారిమళ్లించిన బియ్యాన్ని తమకు నమ్మకం ఉన్న డీలర్లకు కోటాకన్నా ఎక్కువగా పంపిస్తూ.. వారి ద్వారా బయట అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సూత్ర, పాత్రధారి..!

ఈ అక్రమ రేషన్ బియ్యం రవాణా ఈ అక్రమ రేషన్ బియ్యం రవాణా..

2లో

## 50 వసంతాల విద్యాసేవలో.. మాంటిస్సోరి పాఠశాల

**కర్నూలు విద్య, నవంబరు 12, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలో విద్యా ప్రమాణాలకు మారుపేరుగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన కర్నూలు మాంటిస్సోరి పాఠశాల ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. 50 వసంతాల విద్యాయజ్ఞం పూర్తిచేసుకొని స్వర్ణోత్సవ శోభను సంతరించుకోవడం కర్నూలు పట్టణానికే గర్వకారణం. ఈసందర్భంగా స్వర్ణజయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి పాఠశాల యాజమాన్యం సిద్ధమవుతుంది. 50 ఏళ్ళ క్రితం విద్యానగర్‌లో కేవలం 12 మంది విద్యార్థులతో ఒకచిన్న మొక్కగా ప్రస్థానం ప్రారంభించి నేడు శాఖోపశాఖలుగా విస్తరించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 9 ప్రాంతాల్లో శాఖలను విస్తరించి సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. మాంటిస్సోరి అనేది కేవలం పాఠశాల పేరుకాదు నాణ్యతతో కూడుకున్న విద్యకు సంస్కారానికి చిరునామాగా తీర్దిదిద్దిన పాఠశాల వ్యవస్థాపకులైన కళ్యాణమ్మ కలను, సాకారం చేస్తున్న ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి, పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు, ఈవిశిష్ట సందరాభన్ని పురస్కరించుకొని పాఠశాల స్వర్ణజయంతి ఉత్సవాలు ఈనెల 12న రాష్ట్ర గౌవర్నర్ డా.అబుద్దల్ నజీర్ చేతుల మీదుగా ప్రారంభించబడుతున్నవి. ఈకార్యక్రమంలో ఇదే పాఠశాల పూర్వవిద్యార్థి రాష్ట్ర మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బి నాగరాజు, నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తాజయసూర్య, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, కరూ ్నలు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాన్ని ప్రైవేట్‌కు అప్పగించండి..!

**- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి - మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ నిరసన - తహశీల్దార్‌కు వినతిపత్రం**





**బనగానపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త:** ప్రజలకు ఉపయోపడే ప్రతి వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నప్పుడు ప్రభుత్వాన్ని నడపడం మాచేతకాదంటూ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించవచ్చు కదా అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రభుత్వ తీరుపై ఏద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బుధవారం వైఎసా ్రర్‌సీపీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు, మండల నాయకులు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. ఈర్యాలీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నుండి మొదలై పట్టణ కూడలిలో తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. వైసీపీ బనగానపల్లె పరిశీలకుడు భూమా కిశోర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ ఈసీఎస్ సభ్యుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, పార్టీ ఇతర నియామక సభ్యులు హాజరయ్యారు. ర్యాలీ అనంతరం తహశీల్దార్ బత్తుల నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద పిల్లలు వైద్యులు కావాలనే మంచి ఉద్దేశంతో 17 మెడికల్ కళాశాలలను తీసుకువస్తే ఇప్పుడున్న ప్రభుత్వానికి వాటిని నడపడం చేతకాదంటూ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం ప్రభుత్వం చేతకాని తనం అన్నారు. ప్రభుత్వ పాలన రెండేళ్ళు కాలేదు ఇప్పటికే ప్రభుత్వం రూ.2.27 లక్షల కోట్లు అప్పుచేశారు ఈడబ్బు అంతా ఎక్కడికి పోతుందన్నారు. మా నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకు వచ్చిన ప్రతిది ప్రైవేట్‌కు అప్పగించినప్పుడు ప్రభు త్వాన్ని కూడ ప్రైవేట్ వారికి అప్పగించవచ్చుకదా అని ప్రభుత్వ తీరుపై ఏద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్లు, కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు కాటసాని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీమఠంలో బంగారు పల్లకిసేవ..



**మంత్రాలయం, నవంబరు 12, ప్రభాతవార్త;** పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలిసిన సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రఘువేంద్రస్వామి మఠంలో బుధవారం ఉదయం శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనం అర్చకులు జయతీర్థ, శ్రీకాంత్, కపీల్, వేదవ్యాస స్వామి, సహాయ పీఆర్వో హొన్నళ్లి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకిలో ఉంచి ఊరేగించారు. అశేష జనవాహిని నడుమ భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకిసేవ చేయించిన భక్తుల పేరు, గోత్ర నామాలపై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శనభాగ్యం కల్పించారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామిజీ వారు శేష వస్త్రం, పుష్ప, ఫల, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. శ్రీమఠం దివాన్, సెక్యూరిటీ సూపర్‌వైజర్‌లు, సెక్యూరిటీ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణ కులాలతో, ప్రస్తుత ఎమ్మెల్యేతో కుమ్మకై పార్టీకి చెందు కలిగిస్తే ఊరుకోం..

**- పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం - సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు**



**కౌతాళం రూరల్, నవంబరు12, ప్రభాతవార్త;** అగ్రవర్ణ కులాలతో, ప్రస్తుత ఎమ్మెల్యేతో కుమ్మకై పార్టీకి చెందు కలిగిస్తే ఊరుకోమని, పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని టీడీపీ సీనియర్ నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతి రాజు, సీనియర్ నాయకులు కురువ వీరేష్, కౌతాళం మండల అధ్యక్షులు సురేష్‌నాయుడు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఆధారాలు లేకుండా ఒక ఇన్‌చార్జి (సుప్రీం) మార్పు గురించి పార్టీ సభ్యత్వం లేని వారు విమర్శలు చేసేటప్పుడు ఆలోచించాలన్నారు. సీనియర్ నాయకులు అని చెప్పుకుని పార్టీపై, ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిపై విమర్శలు చేసే సుబ్రహ్మణ్యరాజు పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనపై చర్యలు ఉంటాయన్నారు. గత మూడు రోజుల క్రితం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డిపై అగ్రవర్ణ కులాల వారు, ప్రస్తుత ఎమ్మెల్యేతో కుమ్మకై ముసుగులో విమర్శలు చేస్తున్న సుబ్రహ్మణ్య రాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏవైనా వ్యక్తిగత సమస్యలు ఉంటే ముఖాముఖీ ద్వారా చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఇలా పార్టీపై రుద్ది, పార్టీ క్రమశిక్షనకు భంగం కలిగించేవిధంగా చేయరాదన్నారు. టీడీపీ పట్టణాధ్యక్షులు డా.రాజానంద్, ముక్కన్న, గిరి, టీడీపీ సర్పంచ్ రంగస్వామి, నాగిరెడ్డి, నరసప్ప, కాకం రామాంజినేయులు, వీరేష్, నబి, గొట్టయ్య, అమ్మవలి, కృష్ణ, భీమ, ఉసేని, వెంకటేష్, మహాదేవ, ఉప్పలపాటి అర్జున్, వెంకటేష్ పాల్గొన్నారు.

## వెల్దుర్తి విద్యార్థికి గోల్డ్‌మెడల్





**వెల్దుర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త :** కర్నూలు రాయలసీమ యూనివర్శిటీలో బుధవారం నిర్వహించిన నాల్గవ కాన్వొకేషన్ (స్నాతకోత్స వం) కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఛాన్స్ లర్ హోదాలో హాజరయ్యారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన షేక్.ఫరీద్‌బాబా చిన్న కుమారుడు పిజి విద్యార్థి ఇర్ఫాన్ బాబాకు గోల్డ్ మెడల్, పిజి పట్టాను రాయలసీమ యూనివర్శిటీ వైస్‌ఛాన్స్ లర్ వెంకటబసవరావు చేతుల మీదుగా అందుకున్నాడు.మండల కేంద్రమైన వెల్దుర్తి విద్యార్థి షేక్ ఇర్ఫాన్‌బాబా రాయలసీమ యూనివర్శిటీ నుంచి 2020-22 ఎంఎస్‌సీ కంప్యూటర్ సైన్స్‌లో బంగారు పథకంతో పాటు పిజి పట్టా పొందాడు. ఈ యువకుడు వెల్దుర్తి జడ్పీహైస్కూల్,శ్రీవిద్యానికేతన్,ఎమ్మిగనూరు పాఠశాలల్లో పదవతరగతి పూర్తిచేసుకున్నాడు.ఇంటర్‌మీడియట్ ఎంపిసి డోన్ వెంకటేశ్వర కాలేజిలో,బిఎస్సీ డిగ్రీ కర్నూలు శంకరాస్ కాలేజిలో చదివి పూర్తి చేసుకున్నాడు. కర్నూలులోని రాయలసీమ యూనివర్శిటలో 8.8 శాతం మార్కులతో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో పిజీ పూర్తిచేసుకున్నాడు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకుంటూ తల్లితండ్రులు ఫరీద్‌బాబా,హసిన ఆశలకు అనుగుణంగా మంచి మార్కులతో ఉతీ్తర్ణుడవుతూ నేడు గోల్డ్‌మెడల్ సాధించడం గర్వించదగ్గ విషయం. దీంతో ఆ యువకుని తాత రిటైర్డ్ లైన్‌మెన్ ఫకృద్దీన్, నాన న్మమ్మ,బాబాయి తాజ్‌బాబా, పిన్ని, అత్తమ్మ ఫరీన కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు, ప్రముఖులు అతన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీచౌడేశ్వరీదేవి దేవస్థానం హుండి లెక్కింపు



**బనగానపల్లె, నవంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి దేవస్థానం నందు అసిసె ్టంట్ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి, దేవదాయశాఖ తనిఖీ అధికారి హరిచంద్రారెడ్డి సమక్షంలో బుధవారం హుండి లెకి ్కంచారు. 29-04-2025 నుండి 12-11-2025 వరకు హుండి లెక్కించగా వచ్చిన మొత్తం రూ.52,10,466లు వచ్చినది. హుండి ద్వారా వచ్చిన బంగారు వస్తువులు 44 గ్రాముల 510 మి.గ్రాములు, వెండి వస్తువులు కేజి 710 గ్రాములు లభించిందని ఆలయ ఈవో దేవాదాయశాఖ తనిఖీ అధికారి తెలిపారు. పి రామసేతు నాగార్జునరెడ్డి, ఆలయ సిబ్బంది, నందవరం గ్రామీణ బ్యాంకు క్యాషియర్లు రామలింగేశ్వరుడు, జి ఉశేన్ బాబు, నంద్యాల బాలాజీ సేవా సమితి సంఘం వారు, పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీనగరంలో నాగుపాము కలకలం



**మహానంది, నవంబరు 12, ప్రభాతవార్త:** మహానంది మండలం శ్రీనగరం గ్రామంలో ఓ ఇంటిలో నాగుపాము కలకలం సృష్టించింది. గ్రామంలోని మహానంది ఇంటిలో నాగుపాము కనబడటంతో వారు భయాభ్రాంతులకు గురయ్యారు. వెంటనే మహానంది అయ్యన్ననగర్‌కు చెందిన స్నేక్ క్యాచర్ మోహన్‌కు సమాచారం అందించారు. అతను గ్రామానికి చేరుకొని చాకచక్యంగా నాగుపామును పట్టుకొని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలేశారు.

## బస్సు మీ ఊరికి రావాలంటే గుంతలు పూడ్చాల్సిందే..!



**పెద్దకడబూరు, నవంబర్ 12, ప్రభాతవార్త :** రోడ్లపై ఎక్కడపడితే అక్కడ గుంతలు పడడంతో సరైన రవాణా సౌకర్యం లేక నిత్యం ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు ఎమ్మిగనూరు నుండి హెచ్ మురవణి, దొడ్డి మేకల గ్రామాల మీదు గా విద్యార్థుల కోసం వచ్చే బస్సు ను కూడా నెల రోజుల నుండి నిలిపివేయడంతో మండల కేంద్రమైన పెద్దకడబూరు కు వెళ్లలేక మోడల్ పాఠశాలలో చదివే విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు మీ ఊరికి బస్సు రావాలంటే రోడ్లపై పడిన గుంతలను పూడ్చాల్సిందేనని అధికారులు చెప్పడంతో పిల్లల చదువుల కోసం హెచ్ మురవణి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్ యూనిట్ ఇన్చార్జి దుమ్మల శివ విద్యా కమిటీ చైర్మన్ దస్తగిరి సొంత నిధులతో ట్రాక్టర్లతో గ్రావెల్ తీసుకొచ్చి బుధవారం దొడ్డి మేకల వంక బ్రిడ్జిపై పడిన గుంతలను పూడ్చారు గుంతలతో రోడ్డు అస్తవ్యస్తంగా తయారైన ఎవరు పట్టించుకోకపోవడంతో గ్రావెల్ తో గుంతలు పూడ్చామని ఇకనుంచి అయినా ఆర్టీసీ అధికారులు స్కూల్ పిల్లల కోసం రెగ్యులర్ గా బస్సు నడపాలని వారు కోరారు ప్రభుత్వ పెద్దలు స్పందించి అస్తవ్యస్తంగా తయారైన రోడ్లకు కనీసం మరమ్మతులను చేయించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## గిరిజనుల ఆర్థికాభివృద్ధే బుడ్డా కుటుంబ ధ్యేయం

**- ఎమ్మెల్యే బుడ్డా**



**వెలుగోడు, నవంబరు 12, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర యంలో గిరిజన (చెంచు) మహిళలకు జ్యూట్ బ్యాగ్ తయారీలో ఉచిత శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని బుధవారం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు (చెంచుల) జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నదే మా కుటుంబ ధ్యేయం అన్నారు. చెంచు మహిళలు శిక్షణ సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని గిరిజనుల (చెంచుల) నిజమైన అభివృద్ధి సాధ్యమన్నారు. చెంచు సమాజానికి మొట్టమొదటి డైరెక్టర్ పదవి ఇచ్చిన ఘనత కూడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ప్రభుత్వం చెంచు వర్గాల కోసం పలు సంక్షేమ పథకాలు, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేసో ్తందని తెలిపారు శిక్షణ పూర్తిచేసిన మహిళలకు మార్కెట్ రుణ సదుపాయాల పరంగా సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. గిరిజన అభివృద్ధి సంస్థ అధికారులు ట్రైనర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల టిడిపి అధ్యక్షులు ముల్లా అబ్దుల్ కలాం, క్లస్టర్ ఇంచార్జీ ఖలీల్ ఖాన్, పట్టణ అధ్యక్షులు మోమిన్ అబ్దుల్ రసూల్, పార్టీ నాయకులు కార్యకర్తలు, చెంచు మహిళలు పాల్గొన్నారు.

## కూటమీ ప్రభుత్వంతోనే అర్హులైన ప్రతి పేదకు సొంతింటిని సాకారం





**గోనెగండ్ల, నవంబరు 12, ప్రభాతవార్త :** కూటమీ ప్రభుత్వంతోనే అర్హులైన ప్రతి పేదకు సొంతింటిని సాకారం కలుగుతుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో 2వ వార్డులో పీఎంఏవై కింద నిర్మించుకున్న ఇంటిని ఆయన ప్రారంభించారు. లబ్ధిదారురాలు లక్ష్మిదేవమ్మకు తాళం చెదిని ఎమ్మెల్యే బీవీ అందజేశారు. అబ్ధిదారులకు కొత్తదుస్తువులను అందజేశారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 గృహనిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభి చడం జరుగుతుందన్నారు. సొంత ఇళ్లు లేని పేదలకు ఇంటిని నిర్మించి ఇస్తామని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీని కూటమీ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.ప్రస్తుతం గోనెగండ్లలో 138 గృహాల నిర్మాణా లను పూర్తి చేశారని ఆయన గుర్తు చేశారు.గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని అందులో బాగంగా రూ.2.50కోట్లుతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. జెడ్పీసీఈవో నాసరరెడ్డి, హౌసింగ్ డీఈ ప్రసాద్, ఎంపీడీవో మణిమంజరి, మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, టౌన్ అధ్యక్షుడు మహల్ రహంతుల్లా, సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజినేయులు, తిమ్మారెడ్డి, నజీర్‌సాహెబ్, బేతాళ బడేసాబ్, తెలుగుయువత మాబాషా, భారతం రహంతుల్లా,కాంట్రాక్టర్ షేక్షావలి, హరికృష్ణ, రాజేష్, అడ్వకేట్ చంద్రశేఖర్, మురళినాయుడు, రాంపురం రఫిక్, రమేష్‌నాయుడు, ప్రభాకర్, చంద్ర, సందీప్‌నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో కాలు విరిగిన మహిళ

**గోనెగండ్ల, నవంబరు 12, ప్రభాతవార్త :** పెద్దనేలటూరు గ్రామ శివార్లలో గత 18 రోజుల క్రితం విద్యార్థి బస్సు (ఆర్‌టీసీ బస్సు ) ఆదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడిన సంఘటనలో పెద్దనేలటూరు బోయ లక్ష్మిదేవమ్మ (60) కాలు విరిగి కోమాలోకి పోయి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.పోలీసులు,మృతురాలి కుటుంబసభ్యులు అందించిన సమాచారం మేరకు గత 25 వ తేది సాయంత్రం గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను పాఠశాల నుంచి గ్రామానికి చేర్చడంలో కోసం ఎమ్మిగనూరుకు చెందిన ఆర్‌టీసీ డీపో నుంచి ఏపీ 21జెడ్0445 అనే బస్సును ఆర్‌టీసీ అధికారులు ఏర్పాటు చేశారు.మోడల్ స్కూల్ నుంచి పెద్దనేలటూరు విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని గ్రామాలకు బయలుదేరింది. అక్కడ విద్యార్థులకు గ్రామంలో దిప్పి తిరుగు ప్రయాణం అయింది.అయితే అదే బస్సులో హెచ్ కైరవాడి,గోనెగండ్లకు వచ్చేందుకు ముగ్గురు ప్రయాణికులు ఎక్కారు.అందులో ఒకరు పెద్దనేలటూరు చెందిన బోయ లక్ష్మిదేవమ్మ,ఒక మహిళ కానిస్టేబుల్,కోడుమూరుకు చెందిన ఒక ఫోటో గ్రాఫర్‌తో కలిపి ముగ్గురు ఎక్కారు. గ్రామ శివార్లు దాటగానే బస్సుకు ఎదురుగా ఎద్దు బండి వచ్చింది దాన్ని తప్పించేందుకు బస్సును డ్రైవర్ రాకేష్ (కాంట్రాక్ట్ బేసిక్ డ్రైవర్) రోడ్డు ను దిగాడు అక్కడ వర్షం కారణంగా బురుద ఉడంటంతో బస్సు టైర్లు స్కిడ్ అయి అదుపుతప్పి గుంతలో పడబోయింది.అదృష్టవశాత్తు అక్కడ విద్యుత్ పోల్ ఉండటంతో బస్సు విద్యుత్ పోల్‌కు అనుకోనడంతో బస్సు బోల్తా పడకుండా ఒక సైడ్ ఒరిగింది. అయితే అదే సమయంలో బస్సులో ఉన్న బోయ లక్ష్మిదేవమ్మ కుడికాలు పై స్టేప్నీ టైర్ పడటంతో ఆమె కాలు విరిగి కోమాలోకి పోయింది. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందింది.మృతురాలికి భర్త శేషప్పనాయుడు,ఇద్దరు కుమారులు ఉన్నారు.ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డెక్కిన డోన్ మైన్ ఓనర్లు కూటమి నిర్ణయంపై...

**: ధ్వజంనిరసనలో అన్ని పార్టీల మైన్ ఓనర్లుబట్టీల వద్ద ఆందోళనకు దిగిన లీజ్‌దారులు, కార్మికులుప్రభుత్వ నిర్ణయాన్ని దూసించిన ఆందోళనకారులు**



**డోన్, నవంబర్ 12, ప్రభాతవార్త :** మైనింగ్ రంగాన్ని ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం డోన్ సున్నపు బట్టీల వద్ద కోట్ల సర్కిల్ లో మైనింగ్ లీజ్‌దారులు, గనుల కార్మికులు రాస్తా రోకో ద్వారా ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అన్ని పార్టీలకు చెందిన మైనింగ్ యజమానులు, లీజుదార్లు, కార్మికులు ఏకతా నిరసన ప్రదర్శించారు.ఆందోళన ప్రముఖ మైనింగ్ లీజుదార్లు చంద్రపల్లె లక్ష్మీనారాయణ, ఎన్‌ఎల్ మధుసూదన్ గుప్తా, మురళి రెడ్డి, బాయిపల్లి సతీష్, కమలాపురం రామ్మోహన్ రెడ్డి , కమలాపురం రాము, ఐపీ శేఖర్, ధర్మారం చంద్రశేఖర్ రెడ్డి, చంద్రపల్లి సి. నాగేశ్వరరావు, కొత్తపల్లి తేజేశ్వర్ గుప్తా, గడ్డం అంకిరెడ్డి, వెంకటాచలం బాబు తదితరుల ఆధ్వర్యంలో జరిగింది. కార్మికులు , లేజుదరులు మాట్లాడుతూ ప్రైవేటీకరణ జరిగితే వేలాది మంది జీవనాధారం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న లీజ్‌దారుల వ్యాపారాలు సైతం దెబ్బతింటాయని పేరకన్నరు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజల ప్రయోజనాలను కాపాడాలనీ డిమాండ్ చేశారు.రాస్తారోకో కారణంగా కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన విరమింప చేసి ట్రాఫిక్ ను చక్కదిద్దారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, నవంబరు 12, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తప్పకుండా అడ్డుకుంటామని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా మంత్రాలయంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ల్యోంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత సీఎం మాత్రం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వం కావునా తప్పకుండా ప్రైవేట్‌పరం కానివ్వమన్నారు. అనంతరం తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైసీపీ అధ్యక్షులు భీంరెడ్డి, ప్రహ్లాద్ ఆచారి, రామ్మోహన్‌రెడ్డి, మాధవరం రాజశేఖర్‌రెడ్డి, అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి దొంగే.. కాజేస్తున్నాడా..?

**(మొదటి పేజీ తరువాయి ) : సూత్ర, పాత్రధారి..!** ఎమ్మిగనూరు సివిల్ సప్లయ్ గోడౌన్ లో పనిచేసే ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తున్నాడు. అవినీతి మొత్తం ఇతని చేతుల మీదుగానే జరిగినట్లు తెలిసింది. దాదాపు ఆ శాఖలో ఏళ్లతరబడి కొనసాగుతూ రూ.కోట్లు పోగేసుకున్నట్లు సమాచారం. ఆదోనిలో విలాసవంతమైన ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిసింది. ఆయనతోపాటు జిల్లా కార్యాలయంలో పనిచేసే మరో కొంతమంది ఈ అవినీతిలో భాగం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విచారణ జరిపిస్తాం.. డిఎం గత రెండు రోజుల క్రితం ఓ డీలర్ కు సంబంధించిన రేషన్ కోటాలో బియ్యం బస్తాలను అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులకు విక్రయించడం జరిగింది. దీంతో సమాచారం తెలుసుకున్న పాత్రికేయుడు వివరణ కోరగా అందుకు ఆ వ్యక్తి డీలర్ పంపమంటే పంపాను, అంతేకాకుండా ప్రజాప్రతినిధి అనుచరుడు ఫోన్ చేస్తే పంపాను అని సమాధానం చెప్పడం చూస్తే సివిల్ సప్లయ్ గోడౌన్ లో ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ విషయం పై జిల్లా పౌరసరఫరాల శాఖ డిఎం కు ఫిర్యాదు చేయగా అందుకు స్పందించిన అధికారి ఎమ్మిగనూరు సివిల్ సప్లయ్ గోడౌన్ లో బియ్యం బస్తాలపై విచారణ జరిపిస్తామని తెలిపారు. విచారణలో గోల్ మాల్ జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పదో తరగతి పరీక్షలరుసుం..

**(మొదటి పేజీ తరువాయి ) : వివరాలు దాపరికం..!?** వరకు రూ.50లు అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు కట్టుకునే వెసలుబాటు ప్రభుత్వం కల్పించింది.. డిసెంబరు 4వ తేది నుండి 10వ తేది వరకు రూ.200లు అపరాధరుసుం, 11 నుండి డిసెంబరు 15వ తేది వరకు రూ.500ల అపరాధ రుసుంతో పదో తరగతి పరీక్షల ఫీజు కట్టుకోవచ్చునిప్రభుత్వం సర్కులర్ విడుదల చేసింది.. ఈ సర్కులర్‌ను అందరికి తెలిసేలా పేపర్ ప్రకటనలు కూడా ఇవ్వాలంటూ ఆ సర్కులర్‌లోప్రభుత్వం పేర్కొంది.. అయితే ఇప్పటి వరకు విద్యాశాఖ అధికారులు మాత్రం ఆ విషయం బయటకు రాకుండా దాచిపెట్టేసారంటూపలువురు ఆరోపిస్తున్నారు..
ఇక గురువారం నుండి పరీక్ష ఫీజులు కట్టించుకోవాలసి ఉండగా ఇంత వరకు విద్యాశాఖ అధికారులు ఎందుకు పేపర్ ప్రకటన కూడ ఇవ్వలేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.. గోప్యంగా ఉంచడం వెనుక కారణాలు ఏమిటో చెప్పాలంటూ సెటర్లు వేస్తున్నారు..

## వైఎస్సార్సిపి శ్రేణులతో.. దద్దరిల్లిన డోన్..!

**(మొదటి పేజీ తరువాయి ):** దూరదృష్టి వల్ల ఆంధ్రప్రదేశ్ వైద్యరంగం విప్లవాత్మక మార్పు చూసింది. కానీ చంద్రబాబు నాయుడు ఆ అభివృద్ధిని తూట్లు పొడుస్తూ ప్రజల డబ్బుతో నిర్మించిన కాలేజీలను తన బినామీలకు అప్పగించాలనే దురుద్దేశంతో ముందుకు సాగుతున్నాడు. ఇది ప్రజా ద్రోహం, యువత భవిష్యత్తును బలి తీసుకునే కుట్ర," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన కోటరీకి ధారాదత్తం చేసిన చంద్రబాబు ఇప్పుడు మెడికల్ కాలేజీలను కూడా తన మిత్రులకు అప్పగించాలనుకుంటున్నాడు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి కలలుగన్న విద్యా విప్లవాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఆగ్రహం ఉధృతమవుతుంది. పీపీపీ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో వైయస్ఆర్‌సీపీ పోరాటాన్ని మరింత బలంగా కొనసాగిస్తుంది," అని బుగ్గన హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో మాజీ మీట్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, డోన్ మండల పరిషత్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్ రెడ్డి, ప్యాపిలి మండల నాయకులు చిన్న పూజర్ల రామచంద్రారెడ్డి, మెట్టుపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, డోన్ పట్టణ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, కురుకుంద హరి ప్రకాష్, పోస్ట్ ప్రసాద్, ఆరి యి రాజవర్ధన్, తీయి దినేష్ గౌడ్, గద్దం సురేష్, సోమ నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, క్వాలిటీ అబ్దుల్లా, రంగస్వామి, కటిక వేణు, మెడ రఘు, రఘురాం పాలుట్ల, లెక్చరర్ చంద్ర, అలాగే డోన్ మండల నాయకులు మల్యాల భాస్కర్ రెడ్డి, తిరుమలరెడ్డి, మద్దిలేటి పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో..ఉన్నత శిఖరాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పట్టాను ప్రదానం చేశారు. తన స్నాతకోపన్యాసంలో డాక్టర్ రామ్‌కుమార్, శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు విద్యుత్ రంగంలో చేసిన కృషిని గుర్తించిన వర్సిటీకి ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రగతికి విద్యార్థులు ప్రధాన చోదకశక్తులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆచార్య మధుమూర్తి, వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడు, ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి. కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. నరసింహులు, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పి.వి. సుందరానంద్, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్. భరత్ కుమార్, పాలకమండలి సభ్యులు డాక్టర్ శశికళ, డాక్టర్ శైలజ, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుచ్చకాయలమాడ గ్రామంలో నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పత్తికొండ, నవంబరు 12, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని పుచ్చచకాయలమాడ గ్రామంలో నూతన నిర్మించిన గృహలను ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ప్రారంభించి లబ్ది దారులకు తాళాలను అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం మరో ముఖ్యమైన హామీని నెరవేర్చిందని, రాఆష్ట్రంలో సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు అంధించే అందరికి ఇళ్ళు పథకంలో భగంగా ఈరోజు ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళను లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. పేదల గృహ సాధనం కల సాకారం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని, 17 నెలలోరాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారుల చేత గృహ ప్రవేశాలు చేయిండం విశేషమన్నారు. ఆర్టీఓ భరత్‌నాయక్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పత్తికొండ సొసైటి చైర్మన్ చందోలి రంగప్ప, ఎంపిడివో, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గమనిక రెండు పోటోలు వాడండి

**: ప్రజల నుండి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కిరించండి**



**నంద్యాల, నవంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి :** సమస్యలు పరిష్కరించాలని అర్జిలు చేతపట్టుకుని వచ్చి వారిని నిరాశపడచకుండా వెంటనే పరిష్కరించాలని రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అదికారులను అదేశించారు. బుదవారము ఉదయమే అయన ప్రజాదర్బారు నిర్వహించారు. ఈదర్బారు వందల సంఖ్యలో ప్రజలు తరలి రావడముతో వారందరి సమస్యలను సావదానము విని చాలా సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించారు. అందుబాటులో లేని అదికారులతో మాట్లాడలేక పోవడముతో కొన్ని పెండివంగులో ఉంచుతూ ప్రజల నుండి వచ్చిన వాటినివ వెంటనే పరిష్కరించాలని కోరారు. మీ కార్యాలయా చుట్టు రేసు మాపు అంటు తిప్పుకోవద్దని చెప్పారు. సమస్య వచ్చిన వెంటనే దానికి మూలము ఎక్కడ ఉందని కరుగొని దానికి అన్వేశించి పరిష్కరించాలని కోరారు.

**41మంది సియయం రిలీఫ్ పండు చెక్కులు పంపినీ**



ముఖ్యమంత్రి సహాయనిదికింద వచ్చిన ఎంపికై మంజూరు అయిన 41మంది లబ్దిదారుకలు బుదవారము ఉదయము రూ 2590767 చెక్కులను రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల వాక మంత్రి బిసి జనార్ధనరెడ్డి అందించారు. అయన మాట్లాడుతూపేదల వైద్యఖర్చుల కోసం వారి మీద బారము పడకుడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అద్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల అరోగ్యానికి భరోసాను కల్పిస్తోందనివివరించారు. సియం రీలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారి కళ్లలో కనిపింయన అనందము నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మంత్రి చెప్పారు.

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధే మా లక్ష్యం

**- టీడీపీ మండలాధ్యక్షుడు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి**

**- మండల టీడీపీ అధ్యక్షుడిగా పంట దిలీప్‌కుమార్‌రెడ్డి ఎంపిక పట్ల హర్షం**



**గడివేముల, నవంబరు12, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాల సీనియర్ నాయకులను, నాయకులను కలుపుకుని ఏకాభిప్రాయంతో ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, టీడీపీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని టీడీపీ గడివేముల మండలాధ్యక్షుడు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితమ్మ అధ్యక్షతన కర్నూలులో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మండల అధ్యక్ష పదవికి ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు, గౌరు వెంటకరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని సీనియర్ నాయకుల సలహాలు తీసుకుని అందరి ఏకాభిప్రాయంతో ఏ సమస్య వచ్చినా కలిసి పోరాడుతానని తెలిపారు. తన మండలాధ్యక్ష పదవికి సహకరించిన మండల సీనియర్ నాయకులు, పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. బూజునూరు గ్రామమైన ఆయన స్వగ్రామంలో అభిమానులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## రాష్ట్రంలో వాల్మీకులు స్థానిక ఎన్నికల బహిష్కరణ

**వెల్దుర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త :** వాల్మీకులకు ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెబుతూ వారిని ఎన్నో విధాలుగా నమ్మకద్రోహం చేస్తూ వాల్మీకి సోదరులను అవసరానికి వాడుకుంటూ ఎన్నికలు అయిపోయాక ఎస్టీ సాధన పట్టించుకోకపోవడం ఎంతో మంది రాజకీయ నాయకులు ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నారని వాల్మీకి ఎస్టీ సాధన పోరాట కమిటీ జిల్లా అధ్యక్షులు వెల్దుర్తి వెంకటనాయుడు అన్నారు. ఆయన బుధవారం మాట్లాడుతూ రాజకీయనాయకుల పద్దతికి విరుద్దంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా బహిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి సోదరులతో కలిసి పెద్దఎత్తున పోరాటాలు చేస్తామన్నారు.

# వైద్య కళాశాల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కదిలొచ్చిన వైసీపీ దండు..!

**: విద్యను దూరం చేస్తే సహించేది లేదు : కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన వైసీపీ నేతలు : భారీ ర్యాలీతో స్థంభించిన రాక పోకలు**



**కోడుమూరు,నవంబర్ 12, ప్రభాతవార్త ః** కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైసీపీ తలపెట్టన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయిలో ఉండే వైసీపీ దండు భారీ ఎత్తున కదిలొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కోడుమూరులో నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమం విజయవంతమైంది. ఎస్ఐసి, మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సారధ్యంలో సాగగా కోడుమూరు వైసీపీ అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీ, నియోజకవర్గ వైసీపీ నాయకులు యాపదిన్నె మద్దిలేటిలు హజరయ్యారు. స్థానిక కోట్ల సర్కిల్ నుంచి పట్టణ పురవీధుల గుండా సాగిన ర్యాలీ కార్య క్రమం తాహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండల్లా వైసీపీకి స్థానిక చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలొచ్చారు. ఈ ర్యాలీ అంతా ప్రధాన రహదారి మార్గాన సాగడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పిడింది. ఈ ర్యాలీతో కోడుమూరు నియోజకవర్గ స్థాయిలో వైసీపీకి ఉన్న ఈమేజ్ ఏమాత్రం తగ్గలేదన్న విషయం స్పష్టమైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైద్య విద్య సామాన్య ప్రజలకు భారంగా చేసే కుట్రల్లో భాగమే ప్రేవేటీకరణ అంటూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డౌన్ .. డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం వైసీపీ నేతలంతా వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను తక్షణమే విరమించు కోవాలని సూచిస్తూ ఇక్కడి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వైసీపీ నేతలు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్ మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం హయంలో మంజూరైన 17 వైద్య కళాశాలల్లో 5 కళాశాలలను పూర్తి చేసిందన్న విషయాన్ని గుర్తు చేశారు. మిగతా వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేక వైద్య విద్యను ప్రైవేట్ పరం చేసే కుట్రకు తావించడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. ప్రైవేటీకరణను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా తీవ్ర స్థాయిలో వ్యతిరేకితిస్తున్నారని, ఈ సమస్యపై తమ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి వూహించని స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని గుర్తు చేసుకున్నారు. అంతేగాక కూటమి ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు భారీ స్థాయిలో విశేష స్పందన లభించిందన్నారు. వైసీపీ పరిశీలకులు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండల్లాల వైసీపీ నాయకులు బరుసు రఘునాథ్‌రెడ్డి, లాయర్ ప్రభాకర్,మండల కన్వీనర్ బి.రమేష్‌నాయుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, మౌలాలి, జీతూరి ప్రవీణ్‌కుమార్, రవిశంకర్, వీరన్న, లింగన్న, రాఘవేంద్ర,మాదులు, పాటిల్ హనుమంతరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సునీతమ్మ, రూతమ్మ, రామాంజినేయులు, అబేల్, అస్లాం, ఎల్.వెంకటేశ్వర్లు, మహేంద్ర గౌడ్, వెంకటేష్, శివయ్య, రారాస్, నాగరాజు, నాగేశ్వరరావు, సూరి, బోయ వెంకటేష్ పాల్గొన్నారు.

## పత్తి రైతుల సమ్మేళనం జయప్రదం చేయండి



**ఆస్పరి,నవంబరు 12,ప్రభాతవార్త:** ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18,19, తేదీలలో ఆదోనిలో జరిగే రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమ్మేళనం జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి నాగేం ద్రయ్య, పంపన్నగౌడ్ లు పిలుపు నిచ్చారు. బుధ వారం ప్రచారజీపు జాత ఆసస్పరికి చేరుకుంది. వారు మాట్లాడుతు కర్నూలు జిల్లాలో దాదాపు 6 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని ఎకరాకు రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టారని అధిక వర్షాల వల్ల పత్తిపంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కావున ప్రభుత్వమే ఒక క్వింటానికి రూ,12 వేల ప్రకారం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 18,19 తేదీలలో జరిగే పత్తి రైతుల సమ్మేళణానకి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, జిల్లా ఉపాధ్యాక్షులు రాజసాహెబ్, విరుపాక్షి, కృష్ణమూర్తి, రంగన్న, బ్రహ్మయ్య, హానుమంతు పాల్గోన్నారు.

## రాంపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**తుగ్గలి,నవంబరు 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ఏవో సురేష్‌బాబు మాట్లాడుతు ద్రవ జీవామృతం తయారు చేయడానికి కావలసిన పదార్థాలు మరియు ద్రవ జీవామృతం తయారు చేసే విధానాన్ని గ్రామ రైతులకు వివరించారు. అలాగే భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులు వాడుతున్న రసాయనిక ఎరువుల దుష్పరిణామాలు భూమిపై ఎలా చూపిస్తుంది అని రైతులకు తెలియజేసి భూమి యొక్క స్వభావాన్ని కాపాడుకోవడానికి అందరు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎటిఎస్ మోడల్‌లో సంవత్సరం పొడువునా ఎలాంటి ఆదాయం కలుగుతుంది అని రైతులకు తెలిపారు. అలాగే పత్తి ఎవరైనా ప్రభుత్వ ధరకు అమ్ముకో దలచిన రైతులు ఉన్నట్లు అయితే వారు మెంటనే మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి కపాస్ కిసాన్ యాఆప్ నందు నమోదు చేసుకోవాలని అలా నమోదు చేసుకున్నట్లు అయితే మీ యొక్క పత్తి ప్రభుత్వానికి అమ్ముకోగలరు.

## మెడల్స్ సాధించిన టైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు



**నందికొట్కూరు,నవంబరు 12,ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన కర్నూలులో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన 41వ జిల్లాస్థాయి టైక్వాండో పోటీలు నిర్వహించారు. అందులో నందికొట్కూరు టైక్వాండో అసోసియేషన్ విద్యార్థినీ విద్యార్థులు ఏడు మంది పాల్గొ న్నారని మాస్టర్ ఎం.బి.రాంబాబు తెలిపారు. అందులో మల్లికార్జున, ఆబీద, వరుణ్‌తేజ, లిషన్‌కుమార్ గోల్డ్ మెడల్స్ సాధజంచగా, అభిరామ్, సురాయి, అయన్ సిల్వర్ మెడల్ సాధించారని ఆయన తెలిపారు. వీరందరు ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## వైద్య విద్య అనేది కేవలం ధనవంతుల పిల్లలకే పరిమితం కారాదు



**పత్తికొండ,నవంబరు 12,ప్రభాతవార్త:** వైద్య విద్య కేవలం ధనవంతుల పిల్లలకే పరిమితం కారాదనే ఉద్దేశ్యం వై.ఎస్.జగన్ సాధారణ ప్రజల కోం పేద పిల్లల కోసం తెచ్చిన వైద్య విద్యా విధానం దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేసేంత వరకు ఆందోళనలు చేపడుతామని, చంద్రబాబ తన పాలనంత ప్రైవేటీకరణ చేయడంలోనే గడుస్తుందని 17 నెలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ కర్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, జిల్లా ఉపాధ్యాక్షుడు రాష్ట్ర అనుభంద కమిటీ సంఘాల నాయకులు , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, మద్దికెర, వెల్దుర్థి, క్రిష్ణగిరి, తుగ్గలి, మండలాల జడ్పీటిసిలు, ఎంపిపిలు, మండల కన్వీనర్లు, జిల్లా కమిటీ నాయకులు, పత్తికొండ నియోజకవర్గం అనుభంధ సంఘాల నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ శాశ్వత గృహాలు నిర్మిస్తాం

**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, నవంబరు12, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ ప్రభుత్వం తరపున నూతన గృహాలు నిర్మిస్తామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ప్రభుత్వం ద్వారా నిర్మించిన నూతన గృహాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు చేసి గృహాన్ని ప్రారంభించారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గృహాలు మంజూరైన లబ్ధిదారులు తప్పకుండా నిర్మించుకోవాలన్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సొంత స్థలం ఉన్నవారు గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నాయకులు చావడి వెంకటేష్, లక్ష్మయ్య, కమ్మరి ఉరుకుందు, అడ్వకేట్ విజయ్‌కుమార్, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రత్యేక అధికారి భాస్కర్, హౌసింగ్ డీఈ లాల్‌కృష్ణయ్య, ఎంపీడీఓ నూర్జహాన్, తహసీల్దార్ రమాదేవి, డిప్యూటీ ఎంపీడీఓ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్, వీఆర్వో రంగస్వామి పాల్గొన్నారు.

## వలస విద్యార్థులు సీజనల్ హాస్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**హొలహర్వి, నవంబరు12, ప్రభాతవార్త;** వలస విద్యార్థులకు సీజనల్ హాస్టళ్లు ఆశా కిరణం లాంటివని, సీజనల్ హాస్టళ్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమగ్ర శిక్ష సౌజన్యంతో ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సీజనల్ హాస్టల్‌ను ఎంఈఓ ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సీజనల్ హాస్టల్‌లో ప్రభుత్వం 50 మందికి మాత్రమే అన్ని సౌకర్యాలు కల్పించినా కూడా అదనంగా మరో 20 మందికి సంస్థ తరపున అన్ని వసతులు కల్పించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కూడా ఎలాంటి నిబంధనలు లేకుండా అదనంగా మరో 20 మందికి వసతులు కల్పిస్తారన్నారు. తల్లిదండ్రులు వలస వెళితే వారి పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సీజనల్ హాస్టల్‌ను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాగా చదువుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చెరువులు, బావుల వద్దకు స్నానాలు చేసేందుకు వెళ్లకూడదన్నారు. హాస్టల్‌కు కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఆర్‌పీ ముక్కన్న, డీటీపీ సురేష్‌స్వామి, జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం రాజేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సి.హెచ్.నాగరాజ్, సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయుడు కె.అయ్యన్నగౌడ్, సీజనల్ హాస్టల్ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న అన్నప్రసాదం సంతృప్తికరం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 12, ప్రభాతవార్త :** అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మల్లన్న అన్నప్రసాదం సంతృప్తికరంగా ఉందని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పార్లపల్లి గ్రామంకు చెందిన భక్తుడు ఉరుకుంద తెలిపారు.శ్రీ భ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం రావడం జరిగిందని అనంతరం అన్నదాన ప్రసాదం కొరకు రావడం జరిగిందని తెలిపారు.దేవస్థానం భక్తుల కోరకు అన్న ప్రసాద వితరణ ఎంతో బాగా ఉందని అన్నారు.ప్రతి భక్తుడికి అవసరమైనంత అన్నం, అయా రకాల కూరలు,పచ్చళ్లు,పెరుగు తదితర వంటివి భక్తులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. భక్తులందరు చాల సంతృప్తికరంగా భోజనం చేయడం జరుగుతుందని చెప్పారు. తాము కుటుంబ సమేతంగా అన్నప్రసాద వితరణలో భోజనం చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా భక్తులతో సిబ్బంది మర్యాద పూర్వకంగా అడిగి మరి వడ్డింపు చేయడం జరుగుతుందని అన్నారు. శ్రీశైలక్షేత్రంలో అన్నప్రసాద వితరణ చేయడం ఎంతో సంతోషం ఇచ్చిందని పేర్కన్నారు.

## 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..



**కోసిగి, నవంబరు 12, ప్రభాతవార్త :** జాతీయ గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నవంబరు 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నట్లు, ఈ వారోత్సవాలను వారోత్సవాలను జయప్రదం చేయాలని కోసిగి గ్రంథాలయ సంక్షేమ అధికారి దుళ్లయ్య తెలిపారు.. బుధవారం ఈ గ్రంథాలయ వారోత్సవాలకు సంబందించిన వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు..వివిధ శాఖల అధికారులకు అందించారు.. లైబ్రేరియన్ దుళ్లయ్య మాట్లాడుతూ ఈ నెల 14వ తేదిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని, 15వ తేదిన పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16వ తేదిన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించే కార్యక్రమం జరుగుతుందన్నారు.. అలాగే 17వ తేదిన కవి సమ్మేళనం, సెమినార్లు, రచయితల సందేశాలు ఉంటాయని, 18వ తేదిన పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ, క్విజ్‌తో పాటు క్రీడల పోటీలు నిర్వహిస్తామన్నారు..ఇక 19వ తేదిన అలాగే మహిళా సాధికారకపై చర్చా వేదిక, 20వ తేదిన డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, చదవడం, మాకు ఇష్టం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతులు ప్రధానం ఉంటుందని వివరించారు.. కావున ఈ సదావకాశాని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

## పల్లెల్లో వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించండి



**క్రిష్ణగిరి, నవంబర్ 12, ప్రభాతవార్త :** పల్లెల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పుడు ప్రబలుచున్న వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని జిల్లా వైద్యాధికారి భాస్కర్,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమ అన్నారు. బుదవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాకార్యకర్తలకు వ్యాదులపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరిగి వెళ్లి ఆరోగ్య సమస్యలపై ఆరా తీయాలన్నారు. ఏమైనా కుష్టు అనుమానిత లక్షణాలుంటే వెంటనే వారిని ఆరోగ్యకేంద్రంనకు తీసుకొని పరీక్షలు చేయాలన్నారు.అలాగే క్యాన్సర్ లక్షణాలు కలిగి ఉన్న వారిని గుర్తించాలన్నారు.న్యూమోని యా తదితర వ్యాదులను పా థమిక స్థాయిలోనే గుర్తిస్తే నివారణ చేయడానికి వీలు పడుతుందన్నారు.వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉండే రోగి కోలుకునే పరిస్థితి ఉండదన్నారు.కావు న మీరందరు సమిష్టిగా కృషి చేసి గ్రామాల్లో వైద్య సదస్సులు నిర్వహించి వ్యాది లక్షణా లను గుర్తించాలన్నారు.గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలపై వాకబు చేయాలన్నారు.పిల్లలకు సకాలంలో వ్యాక్సినేషన్ చేయించాలన్నారు. గర్భిణీల ఆరోగ్యంపై తగుసూచనలు సలహాలు ఇచ్చి ఆరోగ్యకరమైన సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు. డాక్టర్ వరప్రసాదు,డాక్టరు సురేశు కుమార్ ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 సంవత్సరాలుగావీదిదీపాలకునోచుకోని సిద్దార్థ నగరు

**కోవెలకుంట్ల, నవంబరు 12, ప్రభాతవార్త :** పంచాయితీ రాజ్ చట్ట ప్రకారము నూతనంగా ఒక కాలనీ ఏర్పాటు అయితే దానికి అ పంచాయితీ అన్ని వసతులు కల్పించాలి. కాని ఇక్కడ కాలనీ ఏర్పాటు అయిన 15 సంవత్సరాలు గడిచిన కూడా నేటికి వీదిదీపాలకు నోచుకోలేదని సిద్దార్థ నగరు కాలనీ వాసులు అంటున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని గుంజలపాడు రస్తాలోగత 15 సంవత్సరాల సిద్దార్థ నగరు అనే కాలనీ ఏర్పాటు అయింది. అయితే ఈకాలనీలో నేటికి వీది దీపాలు లేవంటే అశ్యర్యము కలుగుతుంది. కాని ఈకాలనీలో సిసి రోడ్డు మాత్రమే ఏర్పాటు చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి బిసి జనార్ధనరెడ్డి హామీ కూడా ఇచ్చారు. తాను గెలిచిన వెంటనే కాలనీకి వీది లైట్లే వేయిస్తానని చెప్పారు.అయితే గెలిచి చివరకు మంత్రి అయి కూడా దాదాపు రెండు సంవత్సరాలు అయింది. కాని సిద్దార్థనగరులో వీదవి లైట్లు మాత్రం వెలుగ లేదు.ఈ నగరు ఏర్పాట్లు అయిన పిదప పట్టణంలో చాలా కాలనీలో ఏర్పాటు అయ్యాయి అక్కడ అన్ని వసతులు ఉన్నాయి ఇందిరమ్మకాలనీ, జగన్న కాలనీ, యస్‌ఆర్‌బి కాలనీ ఇలా చాలా కాలనీలో ఏర్పాటు చేశారు అక్కడ అన్ని ఉన్నాయి కాని సిద్దార్థ నగరు కాలనీ వాసులు చేసిన పాపము ఏమిటిని వారు ప్రశ్నిస్తున్నారు. కరెంటు ఆఫీసుకు వెళ్లితే పంచాయితీ నుండి డబ్బులు రాలేదు కట్ట లేదు వారు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామంటారు. వీరి వద్దకు వెల్లితే నిదులు లేవు అంటున్నారు కాలన గ్రామ శివారులో ఉండటము నిత్యము పాములు,తేల్లు విషపురుగులు తిరుగుతున్నాయి. 6గంటు దాటితే చాలు తాము ఇళ్లకే పరిమితము కాక తప్పడము లేదని వాపోయారు. మంత్రి గారుమీరు అయిన కనికరించి కాలనీలో వీది దీసాలు మంజూరు చేసి కాలనీ వాసులను విషపురుగుల బారీ నుండి తప్పించాలని కోరారు.

## నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

**– ఏపీఓ ఎం.తిమ్మారెడ్డి, వయోజన విద్య సూపర్‌వైజర్ కె.రమణయ్య**



**హొళగుంద, నవంబరు12, ప్రభాతవార్త;** నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఏపీఓ ఎం.తిమ్మారెడ్డి, వయోజన విద్య సూపర్‌వైజర్ కె.రమణయ్య పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలోని కార్యాలయంలో బుధవారం ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీఓ ఎం.తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు. అలాగే వయోజన విద్య సూపర్‌వైజర్ కె.రమణయ్య వారికి అక్షరాంధ్ర కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఒక వాలంటరీ టీచర్ పది మంది నిరక్ష్యరాస్యులను అభ్యాసకులుగా చదువు చెప్పాలని సూచించారు. చదవడం, రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడం నేర్పించాలన్నారు. అలాగే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి వివరించి చెప్పాలన్నారు. 2026 మార్చి నెలాఖరులో ఎన్ఐఓఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏపీఓ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంపై అవగాహన పెంచుకుని చదువు చెప్పే బాధ్యత వహించాలన్నారు. నిరక్ష్యరాస్యత మండలంలో రూపుమాపాలన్నారు. ప్రతి గ్రామంలో వాలంటరీ టీచర్లు అభ్యాసకులకు చదువు చెప్పాలని, గ్రామంలోని ప్రతి పల్లవాడు పాఠశాలకు వెళ్లాలని చెప్పారు.

## రేపటి నుండి గ్రందాయల వారోత్సవాలు

**కోవెలకుంట్ల, నవంబరు 12,ప్రభాతవార్త**

నేటి నుండి గ్రందాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కోవెలకుంట్ల, సంజామలగ్రందాయల అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు.ఈవారోత్సవాలు ప్రతి ఏడాది నవంబరు 14నుండి వారము రోజుల పాటు ఘనంగా నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. వారోత్సవాల్లో విద్యార్థులకు వకుత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు,అలాగే ఇతర పోటీలో పాటు విదల సాంస్కతిక కార్యక్రమాలు చేపట్టడము జరుగుతుందని చెప్పారు. అనంతరము వారికి బహుమతులను అందిచేయడము జరుగుతుందని చెప్పారు.

## మండల కన్వీనర్‌గా పంట దిలీప్‌కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

**– పాణ్యం ఎమ్మెల్యే, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన పంట దిలీప్‌కుమార్‌రెడ్డి**



**గడివేముల, నవంబరు12, ప్రభాతవార్త;** గడివేముల మండల టీడీపీ కన్వీనర్‌గా పంట దిలీప్‌కుమార్‌రెడ్డిని టీడీపీ అధిష్టానం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బుధవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి సహాయ సహకారాలతో టీడీపీ పార్టీ పెద్దలు తనను గుర్తించి మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు మండలంలో టీడీపీ పార్టీ సభ్యులను, నాయకులను విబేధాలు లేకుండా అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తకు ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకొస్తే అన్నిశాఖల అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని నూతన మండలాధ్యక్షుడు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## 14 నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**: గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఇన్‌చార్జి గ్రంథాలయాధికారిణి కె.ఆశాజ్యోతి**



**ఆదోనిలీగల్, నవంబరు12, ప్రభాతవార్త;** ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆదోని ఇన్‌చార్జి గ్రంథాలయాధికారిణి కె.ఆశాజ్యోతి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక గ్రంథాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 14న బాలల దినోత్సవం నిర్వహిస్తామని, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యం వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథ్, పాతూరి నాగభూషణంలను స్మరించే కార్యక్రమం ఉంటుందన్నారు. 17, 18వ తేదీల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ క్రీడా పోటీలు ఉంటాయన్నారు. 19న మహిళల దినోత్సవం, 20న పైన కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేసి, గ్రంథాలయ వారోత్సవాలను ముగింపు వేడుకలు చేపడతామన్నారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఆలూరు మార్కెట్ యార్డు నూతన డైరెక్టర్ సరోజకు సన్మానం



**దేవనకొండ, నవంబరు12, ప్రభాతవార్త;** ఆలూరు మార్కెట్ యార్డు నూతన డైరెక్టర్‌గా జనసేన పార్టీ తరపున దేవనకొండకు చెందిన జనసేన వీర మహిళ సరోజ ఇటీవల ప్రమాణ స్వీకారం చేసింది. బుధవారం నూతన డైరెక్టర్ సరోజను జనసేన పార్టీ నాయకులు, రిటైర్డ్ హెచ్‌ఎం ఉచ్చీరప్ప, మాజీ ఆర్మీ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆమెకు శాలువా, పూలమాలలు వేసి సన్మానం చేశారు. జనసేన పార్టీ నాయకులు, రిటైర్డ్ హెచ్‌ఎం ఉచ్చీరప్ప, మాజీ ఆర్మీ రామాంజనేయులు మాట్లాడుతూ జనసేన వీర మహిళ సరోజకు ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ఆమె కృషి చేస్తారని చెప్పారు. గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. నూతన డైరెక్టర్ సరోజ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు బడేసాహెబ్, వీరేష్, చంటిబాబు, నాగరాజు, బాలకృష్ణ, పరమేష్ పాల్గొన్నారు.

## హెల్త్ స్కామ్ చేస్తున్న సి.ఎం. చంద్రబాబునాయుడు

**– వైసిపి సమన్వయకర్త డా.దారా సుధీర్**



**నందికొట్కూరు, నవంబరు 12, ప్రభాతవార్త :** దేశంలో ఎవరు పాల్పడని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెల్త్ స్కామ్(ఆరోగ్య) కు పాల్పడుతున్నాడని నియోజక వర్గం వైసిపి సమన్వయకర్త డా.దారా సుధీర్ అన్నారు. బుధవారం వైయస్సార్‌సీపి అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమా లలో భాగంగా పటేల్ సెంటర్ ధర్నా చేసి ర్యాలీగా వెళ్ళి డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను అంధించేందకు వై.యస్.జగన్‌మోహాన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తెచ్చాడని అందులో అయిదు పూర్తి కావచ్చాయని చంద్రబాబు వాటిని పూర్తి చేయకుండా ప్రైవేటుపరం చేసి కోట్ల రూపాయలు దండుకుంటు న్నాడని, ఇంత వరకు విద్య, వైద్యను ప్రైవేటీకరణ ఎవరు చేయలేదని, చంద్రబాబు మాత్రం ఏ రంగానైన ప్రైవేట్‌పరం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నడిపితే పేద విద్యార్థులకు సీట్లు దక్కే అవ కాశం ఉందని, ప్రైవేట్ పరం అయితే లక్షల రూపా యలు పెట్టి సీట్లు పొందలేరని, ప్రతి పేద విద్యా ర్థికి మెడిసిన్ సీటు రావాలన్నదే వై,యసన్. జగన్‌మోహన్‌రెడ్డి వైద్య కళాశాలలు తెచ్చారని దీంతో సంవత్సరానికి 2500 మందికి సీట్లు వచ్చేవని, చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తే సామా న్యునకి వైద్య విద్య అందదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రూ.5 వేల కోట్లు కేటాయిస్తే వైద్య కళాశాలల నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసుకునేంత వరకు తమ పార్టీ ఆందోళన కార్య క్రమాలు చేపడుతుందని కోటి సంతకాల సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన వస్తున్నదని ఆయన తెలిపారు. జడ్పీటిసిలు జగదీశ్వర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మాదూరిగౌడ్, కౌన్లిసర్ కృష్ణ, చింతా విజ్జి, ల్యాబ్ రవి, రమేష్ నాయుడు, వివిధ మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భంధోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యను ప్రైవేట్ చేతుల్లోకి నెట్టేందుకు కూటమి ప్రభుత్వ కుట్ర

**– మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం – వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుతాం – ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, నవంబరు12, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి నెట్టేందుకు కుట్ర పన్నిందని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా ఆదోని పట్టణంలో వైఎస్సార్సీపీ శ్రేణులు, విద్యార్థులు, అభిమానుల మధ్య ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్య అనేది మానవ హక్కు అని, అది కేవలం ధనవంతులకే పరిమితం కావడం సరికాదన్నారు. పేద విద్యార్థులు చదివి ఎదగాలన్న ఆశతో ఉన్నారని, కానీ ఈ కూటమి ప్రభుత్వ విధానాలు వారి కలలను బూడిద చేస్తున్నాయన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా విద్యార్థుల ఆశలపై గాయపడే విధంగా పాలన చేస్తే ప్రజలు ఇక మౌనం వహించరని హెచ్చరించారు. విద్యార్థుల కన్నీళ్లు కూటమి ప్రభుత్వానికి పట్టవన్నారు. పీపీపీ విధానాన్ని రద్దు చేసి ప్రజా విద్యావ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత సీఎం మాత్రం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వం కావునా తప్పకుండా ప్రైవేట్‌పరం కానివ్వమన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, ఆదోని నియోజకవర్గ ప్రచార కార్యదర్శి వై.పి.గంగాధర్, మహిళా నాయకురాళ్లు మంజుల, శ్రీలక్ష్మి, లక్ష్మీ, నాయకులు ఏసేబు, ముఖేష్, రామకృష్ణ, తాయన్న,ర లక్ష్మన్న, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలి



**నందికొట్కూరు, నవంబరు 12, ప్రభాతవార్త :** విద్యార్థులు మంచిగా అభ్యసించి దేశ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రంగముని పిలుపు నిచ్చారు. బుధవారం స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వతంత్ర భారతదేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానాఆ అబుబుల్ కలాం అజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు విద్యార్థిని వాద్యార్థులు స్వతంత్ర భారతదేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా విద్య, దూరదృష్టి, ఆయన సమర్థత మొదలైనా అన్ని గుణాలు గమనించి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నతమైన స్థానాలలో నిలవాలన్నారు. విద్యతో పాటు మానవతా విలువలు అలవర్చుకొని తమ జీవితంలో అడుగుఅడుగున మానవత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లాని వైస్ ప్రిన్సిపాల్ తెలిపాఆరు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఖాజాహుస్సేన్, అధ్యాపకులు డా.వి.చిట్టెమ్మ, డా.అన్వర్ హుస్సేన్, భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమానికి.. పూర్తి మద్దతు తెలిపిన ప్రజలు



**కర్నూలు అర్బన్ నవంబర్ 12 ప్రభాతవార్త :** వైయస్ఆర్సీపీ చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ కి ప్రజల నుండి పూర్తి మద్దతు వచ్చిందన్నారు తమ స్వగృహం నుండి కల్లూరు ఎమ్మార్వో ఆఫీస్ వరకు నాయకులతో, ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 1923 సం. నుండి 2019లో మా వైయస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయనీ, 2019 ముందు చంద్రబాబు మూడుసార్లు 14 ఏళ్లు సీఎంగా పాలించారు. ఆయన హయాంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా కట్టలేదు. కనీసం కొత్తగా ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా చేయలేదు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు చేరువలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడంతో పాటు మన విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఒక్కో కాలేజీకి కనీసం 50 ఎకరాల స్థలం ఉండేలా భూమిని కేటాయించారనీ తెలిపారు. ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.500 కోట్లకుపైగా కేటాయించి అన్ని రకాల సదుపాయాలు ఉండేలా క్యాంపస్ ల అభివృద్ధి పనులు ప్రారంభించారు, రూ.లక్ష కోట్ల విలువైన సంపద లాంటి కొత్త మెడికల్ కాలేజీలను బినామీలకు కట్టబెట్టేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమవడంపై వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ సమరభేరి మోగించారనీ, ఉద్యమ కార్యాచరణ మొదలు పెట్టారని తెలిపారు. ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నియోజకవర్గంలో ఊరూరా రచ్చబండ నిర్వహించి కోటి మంది ప్రజలతో సంతకాలు సేకరించాలని, వాటిని గవర్నర్‌కు అందజేద్దామని పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా హాత్తిబెలగల్ లో నూతన గృహా ప్రవేశాలు



**ఆలూరు,నవంబరు 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని హాత్తిబెలగల్ గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన మూడు లక్షల ఇళ్ళు గృహ ప్రవేశం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. గృహ మహోత్సవంలో పాల్గొన్న లబ్దిదారులైన మంజుల అనే మహిళ చేత పూజా కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. కూటమి ప్రభుత్వం పేదలందరికి సొంత ఇంటి కలను నెరవేర్చిందని ఇందులో పాల్గొనడం నాకు చాల ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో 947 ఇళ్ళు పూర్తి అయ్యాయని, ఇంకా స్థలం ఉండి పేదలు నిర్మించుకోవాలంటే పిఎంఎవై 2.0 కింద అప్లై చేసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాలను సంధర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు గదుల కొరత ఉందని, ఆడు కోవడానికి గ్రౌండ్ లేదని, అదనపు గదుల నిర్మాణం 20 శాతం నిలిచి పోయిందని ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతికి వివరించారు. వెంటనే ఆమె సంభంధిత అధికార్లతో ఫోన్లో మాట్లాడి నిలిచిపోయిన దానిపై వివరాలు తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యను పరిష్కారించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, హౌసింగ్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కారులో చెలరేగిన మంటలు



**ప్యాపిలి నవంబర్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం కారులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. పత్తికొండ నుంచి డోన్ కు వెళ్ళుతుండగా ఏనుగుమర్రి వద్ద కారులో మంటలు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ నీళ్ళతో ఆర్పడానికి ప్రయత్నించారు. మంటలు అదుపు కాక పోగా చెలరేగడంతో కారులో ఉన్న డ్రైవర్ బ్రహ్మయ్య, భార్య ప్రశాంతి, పిల్లలు కారు దిగి దూరంగా పారిపోయారు. మంటలలో కారు పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. కారు పూర్తిగా కాలిపోయిన ప్రాంతానికి ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి వెళ్ళి పరిశీలించారు..

## అందరికీ వైద్యం అదే మా నినాదం



**ఎమ్మిగనూరు రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త** పేదలందరికి నాణ్యమైన వైద్యం అందిచడమే వైసీపీ నినాదమని నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి రాజీవ్ రెడ్డి అన్నారు. బుధవారం వారు చేపట్టిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నియోజకవర్గం లోని చెన్నకేశవరెడ్డి నివాసం నుండి సోమప్ప సర్కిల్ ర్యాలీగా వచ్చి అక్కడి నుండి తహసిల్దార్ కార్యాలయం వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాటం ఆగదని, పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందాలనే ఉద్దేశంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే,కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరన పేరుతో పెద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని వారు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎంపీపీ కేశన్న, మండల కన్వీనర్ బసిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామార్తి నాగేశప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ బుట్టా రంగయ్య కనకవీడు లక్ష్మీనారాయణ రెడ్డి, గడ్డం నారాయణరెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో.. భారీ ర్యాలీ..!

**: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆగ్రహం**

**: పిపిపి విధానాన్ని వ్యతిరేకంగా గళం విప్పిన వైసీపీ శ్రేణులు**



**ఆదోని రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :** ఆదోనిలో బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు, వైసీపీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ఈ ర్యాలీ వైసీపీ పట్టణ కార్యాలయం నుండి ప్రారంభమై సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. ర్యాలీకి నగరంలోని ప్రధాన రహదారులపై జనసందోహం అలముకుంది. విద్యార్థులు ప్రజా ఆస్తులను అమ్మేయొద్దు!పేదలకు వైద్య విద్య హక్కు! ప్రైవేటీకరణను తక్షణమే రద్దు చేయాలి! అంటూ నినాదాలు చేశారు. వైసీపీ నాయకులు, మహిళా విభాగం సభ్యులు, విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులు కూడా బృందాలుగా చేరి నిరసనకు మద్దతు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం కాలంలో నిర్మించిన మెడికల్ కాలేజీలు, సదుపాయాలు పేద ప్రజల కోసం, భవిష్యత్ వైద్యుల కోసం కృషి ఫలితంగా ఏర్పడ్డాయి. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ప్రజా ఆస్తులను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే కుట్రలో ఉందని" ఆరోపించారు. విద్యా రంగం, ఆరోగ్య రంగం లాంటి ప్రాథమిక సేవలను ప్రభుత్వ బాధ్యతగా చూడాలి. కానీ ప్రైవేటీకరణ పేరుతో మళ్లీ పేద విద్యార్థులను వెనక్కి నెట్టడం అన్యాయం. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తోంది. ఇది ప్రజా వ్యతిరేక విధానం అని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు, యువజన విభాగ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మెడికల్ కాలేజీలను ప్రతి జిల్లాకు అందించే ప్రయత్నం చేసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వడం ద్వారా ప్రజల ఆశలను ధ్వంసం చేస్తోంది. ఈ తీరును ప్రజలు ఎప్పటికీ మన్నించరని అన్నారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులు వైద్య విద్య చదవాలంటే ప్రభుత్వ కాలేజీలు మాత్రమే ఆశ్రయం. ఆ అవకాశాన్ని కూడా ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం మా భవిష్యత్తును తాకట్టుపెట్టినట్టే" అని ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత ప్రతినిధుల బృందం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ర్యాలీ మొత్తం శాంతియుతంగా సాగినా, విద్యార్థుల ఆవేశ నినాదాలతో నగర వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

## పాఠశాల భవనానికి భూమి పూజ

**: ఎమ్మెల్యే పార్థసారథి.**



**ఆదోని నవంబర్ 12 ప్రభాతవార్త :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు భీమ్ రెడ్డి కాలనీలో ఉర్దూ మీడియం పాఠశాల నూతన నిర్మాణము కొరకు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి భూమి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే అయిన తరువాత భీమ్ రెడ్డి కాలనీలోని ముస్లిం మైనార్టీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున వచ్చి నన్ను కలిసి భీమ్ రెడ్డి కాలనీలో ముస్లిం మైనారిటీలు ఎక్కువ కుటుంబాలు ఉన్నాయని మా పిల్లలు చదువుకోవడానికి ఉర్దూ మీడియం పాఠశాల లేదని వెంటనే మా పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఉర్దూ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, అందువల్ల సంభందిత అధికారులతో మాట్లాడి మున్సిపల్ కమిషనర్ ద్వారా స్థలం కేటాయించడమే కాకుండా సర్వశిక్షా అభియాన్ ద్వారా 13లక్షల రూపాయలు మంజూరు చేయించి ఈరోజు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ స్కూల్ ఏర్పాటు విషయంలో ఈకాలనీ ముస్లిం మైనారిటీలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పలుమార్లు అధికారులను కలిసి స్కూల్ ఏర్పాటు విషయంలో తోడ్పాటును అందించిన కౌన్సిలర్ లలితమ్మ ను కూడా అభినందనలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ శ్రీనివాసుల, బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, సౌత్ జోన్ బిజెపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, జనరల్ సెక్రటరీ పగడాల కిరణ్,పూలరఘు, ఏఈ ఖాజా మొయినుద్దీన్, కాలనీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## పేదోడి సొంత ఇంటి కల..

**ఆదోని రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :** ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఎమ్మెల్సీ బీటి నాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దానాపురం గ్రామంలో నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల గృహ సాధన కల సహకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 17 నెలల సకాలంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మూడు లక్షల ఇల్లు నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారుల చేత గృహప్రవేశాలు చేయించడమే విశేషమని రాష్ట్రంలో ప్రతి అర్హుల కుటుంబానికి ఇల్లు కేటించడం వరకు ఈ ప్రభుత్వ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ గృహ నిర్మాణ శాఖ ఈ ఈ. ఏ ఈ తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం - పాణ్యం ఎమ్మెల్యే



**కర్నూలు, నవంబర్: 12 ప్రభాతవార్త ప్రతినిధి :** పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం చింతలముని కాలనీ 35 వ వార్డు లో గృహ ప్రవేశాల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు మాత్రమే ఇచ్చారని, అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం కేటాయిస్తోందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేస్తోందని ఆమె పేర్కొన్నారు. బీసీ, ఎస్సీలకు ..50,000 కంటే ఎక్కువ, ఎస్టీలకు ..75,000 వరకు, కొన్ని ప్రత్యేక గిరిజన తెగలకు ..1 లక్ష వరకు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.. ప్రస్తుతం ప్రభుత్వం టిడ్కో ప్రాజెక్టులలో మౌలిక వసతులు పూర్తి చేసి, ప్రజలకు ఇళ్లు అందజేయడానికి కట్టుబడి ఉందన్నారు. మార్చి చివరి నాటికి లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పేదల గృహస్వప్నాలను సాకారం చేయడంలో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గృహనిర్మాణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. త్వరలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పి ఎం ఎ వై)-రూరల్ కింద గృహనిర్మాణాలు ప్రారంభం కానున్నాయని జేసీ తెలిపారు. ఇంకా ఇల్లు లేని అర్హత కలిగిన వారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పి ఎం ఎ వై పథకానికి తోడ్పాటుగా సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే అందించేందుకు వివిధ కంపెనీలతో భాగస్వామ్యం ఏర్పరచిందని తెలిపారు. అలాగే ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి గృహనిర్మాణానికి ..2.50 లక్షల నుండి ..3.00 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని, పొదుపు సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు అందిస్తున్నామని వివరించారు. ఎవరికైనా ఇంకా ఇల్లు రాకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరైన లావణ్య, కుమ్మరి లక్ష్మి, ఏం. కమలమ్మ, మమత, బి. సంధ్య తదితరులకు శాంక్షన్ లెటర్ లు అందజేశారు. బి. కృష్ణ వేణి, రేణుక ఇళ్లకు జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే గృహ ప్రవేశాలు చేయించి, లబ్ధిదారులతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఏ పిడి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించింది టిడిపి

**: మంత్రి టీజీ భరత్**



**కర్నూలు, హాస్పిటల్ నవంబర్ 12: ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు మౌర్య ఇన్‌లో జరిగిన శ్రీ వాసవి మహిళా మండలి 35వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. మహిళా మండలి మూడు దశాబ్దాలుగా సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని, కర్నూలులో రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ వంటి పరిశ్రమలకు శంకుస్థాపన జరిగిందని తెలిపారు. రూ.23 వేల కోట్ల ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు నవంబర్ 16న జరిగే కార్తీక వనభోజన కార్యక్రమంలో ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో తాను మంత్రిగా అవకాశం పొందడం ఆ వర్గానికి సీఎం చంద్రబాబు ఇచ్చిన గౌరవమని అన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం :మాజీ ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, నవంబరు 12, ప్రభాతవార్తః** రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను స్థాపించి జాతికి అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తు వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు అప్పగించే విధానాన్ని అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ వైసీపీ పరిశీలకులు బుడ్డా శేషారెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తు బుధవారం ఆళ్లగడ్డ వైసీపీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల సర్కిల్ వరకు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల, నియోజకవర్గ పరిశీలకులు బుడ్డా శేషారెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువతకు ఆశాదీపమైన మెడికల్ కళాశాలలను సిఎం చంద్రబాబు నాయుడు తమ స్వప్రయోజనాల కోసం తమ మిత్రులకు, బినామీలకు ధారాదత్తం చేయాలని చూసు_న్నార న్నారు. ప్రజలకు మోసం హామిలు, మోసపు మాటలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రజా ప్రయోజనాలను గాలికివదిలేసి డబ్బే ప్రధానధ్యేయంగా వ్యవహారిస్తున్నారన్నారు. ఈకార్య క్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, మండల జోన్ అధ్యక్షులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, వైసీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఎల్‌సీ కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

**హాలహర్వి, నవంబరు12, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బాపురం గ్రామంలో ఎల్ఎల్‌సీ కాలువలో బుధవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం కొట్టుకు వచ్చింది. మృతదేహాన్ని చూసి కాలువలో బట్టలు పిండుతున్న మహిళలు భయభ్రాంతులకు గురై పరుగున బయటకు వచ్చారు. మహిళ ఆకు పచ్చని చీర కట్టుకుని ఉందని, సుమారు 35 నుంచి 40 సంవత్సరాలుగా వయస్సు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే ఎల్ఎల్‌సీ అధికారులకు సమాచారం అందించారు.



## తిరుమల తరహాలో విజిలేన్స్‌శాఖ ఏర్పాటు: చైర్మన్



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు12,ప్రభాతవార్త :** తిరుమల తరహాలో శ్రీశైలక్షేత్రంకు డిఎస్పి స్థాయి అధికారితో విజిలేన్స్ శాఖను ఏర్పాటు చేసేందుకు జరుగబోయే ధర్మకర్తల మండలిలో తీరా ్మణం చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. శ్రీశైలక్షేత్ర భద్రతకు పోలీస్ వ్యవస్థ చాల తక్కువ ఉండడం జరిగిందని అన్నారు. శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని, పర్వదినాల్లో మరింత భక్తుల సంఖ్య రెట్టింపు జరుగుతుందని చెప్పారు. భద్రతకు సంబందించి చాల టెక్నికల్ సమస్యలు శ్రీశైలంలో నెలకోని ఉన్నాయని తెలిపారు. క్షేత్ర భద్రత, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకోని మండలి సమావేశంలో సమాలోచన చేయనున్నట్లు వెల్లడిపరిచారు. మండలి సమావేశ తీర్మాణం అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకోనిపోయి విజిలేన్స్ శాఖను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పారు.

## చంద్రబాబు ఏ ఒక్క హామీని అమలు చేయలేదు



**ఆలూరు, నవంబరు 12,ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, ఆలూరుకు వచ్చిన పతిసారి అభివృద్ధి చేస్తానని చెప్పడమే కానీ ఒక్క రోడ్డు కాని అభివృద్ధి పనులు కానీ చేపట్టలేదని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అన్నారు. బుధవారం వైయస్సార్సిపి అధ్యక్షుడు వై. యస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. అనంతరం ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆలూరు నియోజకవర్గం ప్రజలు వైసిపికి అండగా నిలబడడంతో చంద్రబాబు ఆలూరులో ఎలాంటి అభివృద్ధి చేయాలని అనుకోవడంలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత జగన్‌మోహారెడ్డిదేనని అందులో 5 కళాశాలలు ప్రారంభించారని. మిగిలిన 12 లో 80 శాతం పనులు పూర్తి అయ్యాయని రూ. 5 వేల కోట్లు నిధులు కేటాయించి మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయలేక ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు,. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు, వైసిపి సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జుచౌదరి, మండల కన్వీనర్ మల్లికార్జున, వీరేష్, కొట్టాల రాజు, సాయి, జిల్లా నాయకులు అరికెర వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి భాస్కర్, కిషోర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కి తన కుమారుడిని పరిచయం చేసిన ఎంపీ



**కర్నూలు నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తన కుమారుడిని పరిచయం చేశాడు... నగరంలోని ఏ.క్యాంపులో గల మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ లో నిర్వహించిన మాంటిస్సోరి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కి గవర్నర్ హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో తన కుమారుడు కార్తీక్ తో కలిసి ఎంపీ పాల్గొన్నారు.. ఈ సందర్బంగా తన కుమారుడు కార్తీక్ ను గవర్నర్ కు పరిచయం చేయగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## పేదల ఇంటి కల నిజం చేసిన సి.ఎం. -ఎమ్మెల్యే

**నందికొటూ ్కరు,నవంబరు 12,ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలలో భాగంగా పేదల ఇంటి కలను నిజం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని కోట వీధి సచివాలయం పరిదిలో నూతనంగా మంజూరు అయిన ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా మంజూరు అయిన ఇంటి పట్టాల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారిగా అన్నింటిని అమలు చేస్తోందని, అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించి లబ్దిదారులకు ఇళ్ళ తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, కౌన్సిలర్లు బాస్కర్‌రెడ్డి, మొల్ల జాకీర్‌హుస్సేన్, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముర్తుజావలి, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, జమీల్, శాలు, అబ్దుల్లా, చిన్నరాజ తదితరులు పాల్గొన్నారు.

